ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.07.01.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పేదవాడికి పూర్తి భద్రత, భరోసా, ధైర్యాన్ని ఇచ్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

2. ఈ నెల 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో 'సెలబ్రేట్ ది స్కై' పేరుతో అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు.

3. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో 69వ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను రాష్ట్ర క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి ఈ రోజు ప్రారంభించారు.

4. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను రవాణా శాఖ నిర్వహిస్తుంది.

------------------------------

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

పేదవాడికి పూర్తి భద్రత, భరోసా, ధైర్యాన్ని ఇచ్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వచ్చే రెండేళ్లలో మరో 2 విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో నిర్మిస్తున్న 2 వేల 160 ఇందిరమ్మ ఇళ్లను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తో కలిసి తనిఖీ

చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున 4 లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని తెలిపారు.

**బైట్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

2012లో 115 ఎకరాలలో ప్రారంభించిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి పేదలకు పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

**పీటీసీ - నల్గొండ**

-------------------------

**'సెలబ్రేట్ ది స్కై'**

ఈ నెల 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో 'సెలబ్రేట్ ది స్కై' పేరుతో అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ వేడుకల్లో 19 దేశాల నుండి 40 మంది అంతర్జాతీయ కైట్ క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ స్వీట్ ఫెస్టివల్ లో 1200 రకాల మిఠాయిలు ప్రదర్శిస్తామని, 100 హస్తకళల స్టాల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**బైట్ జూపల్లి**

దీనితో పాటు గచ్చిబౌలిలో హాట్ ఎయిర్ బెలూన్, డ్రోన్ ఫెస్టివల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని తెలిపారు.

**పీటీసీ - హైదరాబాద్**

------------------------------------

**ప్రజాభిప్రాయ సేకరణ**

కామారెడ్డి జిల్లా బిక్కనూరులో ఉన్న బల్క్ డ్రగ్, ఇంటర్మీడియట్ తయారీ యూనిట్‌ను విస్తరించేందుకు ప్రతిపాదన వచ్చిందని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, నిజామాబాద్ పర్యావరణ ఇంజనీర్ తెలిపారు. దీనిలో భాగంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అంశాలపై చర్చించి, సలహాలు, సూచనలు, అభిప్రాయాలు, అభ్యంతరాల స్వీకరణకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. మరో వైపు

ఫార్మా కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా అఖిలపక్ష నాయకులు, యువజన సంఘాలు మండలంలో బంద్‌కు పిలుపునిచ్చాయి.

**PTC - కామారెడ్డి**

-------------------------------

**వినతి పత్రం**

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమీకృత పాఠశాలల నిర్మాణానికి అర్బన్ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల స్థలం లభించడం కష్టంగా ఉందని, 10–12 ఎకరాల్లో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు.

**పీటీసీ, కామారెడ్డి**

-------------------------

**మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణ**

నల్గొండ జిల్లాలో రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల ప్రకారం మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణను పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

**పీటీసీ - నల్గొండ**

-----------------------------

**ముసాయిదా ఓటర్ల జాబితా**

హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పరిధిలో ముసాయిదా ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సలహాలు, సూచనలు, అభ్యంతరాలను తెలియజేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మున్సిపాలిటీ ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

**పీటీసీ - వరంగల్**

------------------------

**వికసిత్ భారత్**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ – VB G రామ్ G పథకం గురించి రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలానికి చెందిన రైతు పెరుక గంగరాజు తన అభిప్రాయాన్ని ఆకాశవాణితో పంచుకున్నారు.

**బైట్ - రైతు పెరుక గంగరాజు**

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

-----------------------

**మెప్మా**

అక్షరాస్యతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జగిత్యాల జిల్లా మెప్మా AO శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఉల్లాస్ పథకంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు చదవడం, రాయడం నేర్పించేందుకు 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం పేరుతో తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**బైట్ - మెప్మా అధికారి శ్రీనివాస్ గౌడ్**

**పీటీసీ - జగిత్యాల**

------------------------------

**కబడ్డీ పోటీలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో 69వ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను రాష్ట్ర క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించడం గర్వకారణమని మంత్రి అన్నారు. అండర్ 17 బాలుర విభాగంలో 28 రాష్ట్రాలకు చెందిన 33 జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి. ఈ నెల 11 వరకు ఈ పోటీలు జరగనున్నాయి.

**PTC-B. KGM**

--------------------------

**రోడ్డు భద్రతా అభియాస్**

రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'రోడ్డు భద్రతా అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ పాల్గొన్నారు. వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.

**బైట్ కార్యదర్శి రాజేందర్**

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహనా బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నీతికా పంత్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, వాహనదారుల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించడం, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలనే అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జనగామ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సుచరిత అన్నారు. రహదారి భద్రత అభియాన్ లో భాగంగా అవగాహన ర్యాలీని చేపట్టారు. రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు.

**పీటీసీ – భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్, జనగామ**

------------------------

**రోడ్డు భద్రత మాసోత్సవాలు**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా రవాణా శాఖ అధికారులు ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు జిల్లా రవాణా శాఖ అధికారి రాఘువేందర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్యాసింజర్స్ ను ఎక్కించుకోకూడదు అని సూచించారు.

**బైట్ రవాణా శాఖ అధికారి రాఘవేందర్**

**పీటీసీ - మహబూబ్ నగర్**

------------------------

**వికసిత్ భారత్**

వికసిత్ భారత్ -2047 లక్ష్యంగా పనిచేసిన కేంద్ర ప్రభుత్వానికి తమ బాసటగా నిలుస్తూ సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా తాము కృషి చేస్తామని వనపర్తి జిల్లా,రేవల్లి మండలం,శానాయిపల్లి గ్రామ సర్పంచి మేకల కృష్ణయ్య ఆకాశవాణి కి చెప్పారు.

**బైట్ : మేకల కృష్ణయ్య**

**పీటీసీ వనపర్తి**

-----------------------

**యూరియా సరఫరా**

నల్లగొండ జిల్లాలో యూరియా సరఫరా పంటల సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా చూడాలని కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మిర్యాలగూడ సమీపంలోని మార్క్ ఫెడ్ గోదాములను తనిఖీ చేశారు. అక్కడ యూరియా నిల్వలు,సరఫరా, రవాణా, లారీల ఏర్పాటు, సమస్యల గురించి ఆరా తీశారు. అనంతరం ఆన్ లైన్ ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల సరఫరా ప్రక్రియను పరిశీలించారు.

**పీటీసీ నల్లగొండ జిల్లా**

-------------------------

**నిర్మల్ ఉత్సవాలు**

నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్మల్

ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గతేడాది జరిగిన ఉత్సవాలతో నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేసేలా కార్యక్రమాల నిర్వహణకు ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని సిద్ధం చేయాలని, సుందరీకరణ పనులు చేపట్టి మరుగుదొడ్లు, లైటింగ్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

**పిటిసి నిర్మల్ జిల్లా**

--------------------------------